# Namaste Telangana

## ఫారెస్ట్ కాలేజీలో 19 పోస్టుల భర్తీకి అనుమతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పర్యావరణ, అటవీ, విజ్ఞాన, సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ములుగు వద్ద ఏర్పాటు చేసిన ఫారెస్ట్ కాలేజ్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌సీఆర్‌ఐ)లో 19 పోస్టుల భర్తీకి అనుమతిస్తూ గురువారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెండు ప్రొఫె సర్, నాలుగు అసోసియేట్ ప్రొఫెసర్లు, 12 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఒక లైబ్రేరి యన్ పోస్టులు భర్తీ కానున్నాయి.

# సాంఘిక సంక్షేమ గురుకులాలకు 775 పోస్టులు

▶ మొదటి పేజీ తరువాయి

భర్తీ చేసే పోస్టులు. పోస్టులు, పేస్కేల్ వివరాలను ఉత్తర్వుల్లో పొందుపరిచారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రాబోతున్న 10 గురుకుల పాఠశాలలతో పాటు కరీంనగర్‌లో ఏర్పాటు చేసే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్, రాయ్‌కోట్‌లోని రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ పోస్టులను భర్తీ చేస్తారు. కాగా, ఈ గురుకుల పాఠశాలలు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ నేతృత్వంలో పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

**కొత్తగా ప్రారంభమయ్యే గురుకులాలు:** బెల్లంపల్లి(బి), మానకొండూరు(బి), ఆలంపూర్(బి), చెన్నూరు(జి), వర్ధన్నపేట(బి), దానవాయిగూడెం(జి), కుల్కారం(జి), గోపాలపేట(జి), దోమకొండ(జి), గచ్చిబౌలి(జి)

**గురుకుల పోస్టులు:** ప్రిన్సిపాల్-10, పీజీటీలు-90, టీజీటీలు-90, పీఈటీ-20, లైబ్రేరియన్-10, స్టాఫ్ నర్స్-10, క్రాఫ్ట్ టీచర్-10, ఆర్ట్/మ్యూజిక్ టీచర్-10, సూపరింటెండెంట్-10, సీనియర్ అసిస్టెంట్-10, వార్డెన్-10.

## రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్(జి), రాయ్‌కోట్

**పోస్టులు:** ప్రిన్సిపాల్ గ్రేడ్ 2-1, ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్ 1-1, పీజీటీలు-5, టీజీటీలు-3, పీఈటీ-1, లైబ్రేరియన్-1, స్టాఫ్ నర్స్-1, సూపరింటెండెంట్-1, సీనియర్ అసిస్టెంట్-1, వార్డెన్-1.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్(సీఈవో), కరీంనగర్

**పోస్టులు:** ప్రిన్సిపాల్ గ్రేడ్ 1-1, జూనియర్ లెక్చరర్-19, పీజీటీలు-9, టీజీటీలు-1, పీడీ-1, పీఈటీ-1, లైబ్రేరియన్-1, స్టాఫ్ నర్స్-1, సూపరింటెండెంట్-1, సీనియర్ అసిస్టెంట్-1, వార్డెన్-1.

## 108 అప్‌గ్రేడెడ్ స్కూళ్ల కోసం టీజీటీ పోస్టులు-324.

ఇవి కాక 10 గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించే పోస్టులు: జూనియర్ అసిస్టెంట్/డేటాఎంట్రీ ఆపరేటర్-20, ప్లంబర్ కమ్ ఎలక్ట్రీషియన్-10, రికార్డు అసిస్టెంట్-10, ఆఫీస్ సబార్డినేట్-40.

రాయ్‌కోట్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్ మొదలుకుని 13 కేటగిరీల్లో 29 పోస్టులు, కరీంనగర్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ కోసం 4 కేటగిరీల్లో 9 పోస్టులను మంజూరు చేశారు.